




# అభిమానుల కల నిజం అయిన వేల

ఇన్నాళ్లు ఎదురు చూసిన పవర్ స్టార్ సినిమా OG ఎన్నో రోజులు,ఎన్నో సంవత్సరాలు నుండి అభిమానులు కంటున్న కల ఈ రోజు నిజమైంది. పవన్ కళ్యాణ్ స్క్రీన్ మీద కనిపించగానే చాలామంది అభిమానుల కళ్లలో నీళ్లు తిరిగాయి సినిమా చూస్తుంటే హార్ట్ బీట్ పెరిగింది,రోమాలు నిక్కపొడిచాయి థియేటర్ లో "జై పవర్ స్టార్" నినాదాలు హర్షధ్వానాల మధ్య ఒక ఎమోషనల్ పండుగలా మారిపోయాయి. పాదాల కింద నేల ఊగిపోతుంది. ఒక్క డైలాగ్, ఒక్క చూపు అంతే చాలు. మాస్ గోడలే కూలిపోతాయి. పక్కా మాస్ టచ్‌లో ఉంది. ఎలివేషన్ షాట్స్ లో పవన్ ను చూపించిన కొత్త కోణం ఫ్యాన్స్ కళ్లలో కాంతి కురిపించింది. థ్రిల్లింగ్ యాక్షన్ సీక్వెన్సెస్ లో హీరో అడుగేసిన ప్రతిసారి గర్జన మోగింది."ఒక జింక 90 కి.మీ. పరుగెత్తగలదు. పులి 60 కి.మీ. మాత్రమే పరిగెత్తుతుంది. అయినప్పటికీ పులి జింకను పట్టుకుంటుంది - వేగం వల్ల కాదు, జింక పులికి భయపడటం వల్ల లాంటి మాస్ డైలాగ్స్ తో అభిమానులు కేరింతలతో నిండి పోయింది,ఈ డైలాగ్ OG తో పవన్ మాస్ ఎంట్రీకి ఇండస్ట్రీ మొత్తం వణికిపోయింది.

OG కథ జపాన్ మాఫియాల నుండి మొదలై, ముంబై అండర్‌వల్డ్ వరకూ విస్తరిస్తుంది.హీరో పాత్ర ఒక కత్తిలా పదునుగా, ఒక తుపాకిలా పేలిపోతూ, ఒక్క చూపుతోనే శత్రువుల హృదయంలో భయం నింపేస్తుంది. "ఒకసారి కమిట్ అయ్యానంటే.. నా మాట నేనే వినను" అన్న డైలాగ్‌లా, ఈ సినిమాలో హీరో ఒకసారి ఎంటర్ అయితే ఎగ్జిట్ అనే మాటే ఉండదు. ఎంట్రీకి ముందు గన్ శబ్దాలు.. రక్తం.. ఉత్కంఠ... ఒక్కసారిగా నిశ్శబ్దం. స్లో మోషన్‌లో పవన్ వాకింగ్.. చేతిలో కత్తి.. కళ్లలో కాంతి.. థమన్ BGMతో కలిసి థియేటర్ సీట్లు కదిలిపోతాయి. అదే నిజమైన OG ఎఫెక్ట్ మాఫియాల మధ్య పవన్ పవర్ ను చూపించే సన్నివేశాలు వరుసగా పేలిపోతాయి. ఒక ఫైట్ సీన్‌లో పవన్ "నేను విన్న వాడిని కాదు.. వినిపించేవాడిని!" అన్నట్టే ఆడతాడు. ప్రతి డైలాగ్ ఎలివేషన్‌గా రాసుకున్నారు.పవన్ స్టైలిష్ మానరిజం, బాడీ లాంగ్వేజ్ – గూస్బంప్స్ గ్యారెంటీ. ఇంట్రడక్షన్‌లో ఎంత ఫైర్ ఉందో, సెకండ్ హాఫ్‌లో అదే ఫైర్‌ని రెట్టింపు చేశారు.మాఫియాలతో డైరెక్ట్ క్లాష్, ఎమోషన్, రివెంజ్ యాంగిల్ అన్నీ అలా సరిపోయాయి అంతే "కొంతమంది విన్న వాక్యాలు.. కొంతమంది వినిపించే వాక్యాలు.. కానీ నేను రాసిన వాక్యాలు చరిత్ర అవుతాయి" ఈ డైలాగ్ OG స్క్రీన్‌ప్లే కి సరిపోతుంది. చివరి 20 నిమిషాలు పవన్ గర్జన మాత్రమే. నాకొక philosophy ఉంది.. ఎవడైనా తప్పు చేస్తే భరింపజేసేది నేనే" అన్న డైలాగ్ OGలో జీవం పోసుకుంది.పవన్ యాక్షన్, లుక్, ఆరా అన్నీ ఫ్యాన్స్ గుండెల్లో పూనకాలు పుట్టించాయి. ఎక్కడ చూసినా Housefull బోర్డులు సోషల్ మీడియా మొత్తం సెలబ్రేషన్లతో నిండిపోయింది. క్రిటిక్స్ సూపర్లేటివ్స్ తక్కువైపోయాయి.OG నిశ్శబ్దంగా రాలేదు సినిమా హాళ్లలో పెల్లుబికిపోయింది. OG ఒక సినిమా మాత్రమే కాదు.. అది ఒక పండుగ.OG ఆపలేనిది, మిస్సవలేనిది, మరచిపోలేనిది.OG అనేది సజీవంగా శ్వాసించే బ్లాక్‌బస్టర్. ఒజీ ఒరిజినల్ Gangster కాదు..మాస్ సినిమాకు ఏకైక దేవుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్"





## నారా లోకేష్



OG అంటే Original Gangster మాత్రమే కాదు, Original God అని నిరూపించారు పవన్ కళ్యాణ్ ఈ సినిమా టాలీవుడ్‌లో కొత్త తరహా మాస్ ఎంటర్టైన్మెంట్‌కి నాంది పలికింది."



## మెగాస్టార్ చిరంజీవి

"పవన్ కనిపించిన ప్రతిసారీ థియేటర్ మొత్తం పండుగ వాతావరణం. సుజీత్ దిశలో పవర్‌ఫుల్ ప్రెజెంటేషన్, థమన్ మ్యూజిక్ అద్భుతం. ప్రొడ్యూసర్ దానయ్య ప్రొడక్షన్‌లో ఎలాంటి కాంప్రమైజ్ లేకుండా గ్రాండ్‌గా తీర్చిదిద్దారు. OG నిజంగా ఒక సెలబ్రేషన్."

## రామ్ చరణ్

నా బాబాయ్‌ని ఇలా చూసి గర్వంగా ఉంది. Congratulations to the whole team